
తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, జులై 17, 2025 | సంపుటి-1 సంచిక-217 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily



# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి దోహదం

- మహిళా స్వయం సహాయక సంఘాల అభ్యున్నతికి పెద్దపీట
- ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం
- గత పాలకులు డబుల్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారు
- ప్రజా పాలనలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం
- పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- జిల్లా ఇన్ చార్జి మంత్రి, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

వివరాలు 3లో





స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులుగా మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామారు. సంగారెడ్డి జిల్లాకు 13వేల పైచిలుకు రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు.

- సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

## నాణ్యమైన విద్యను అందించాలి

- విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధిచాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య
- గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్

5





## విద్యతోనే బంగారు భవిష్యత్

- విద్యార్థులు దుమ్మ కొట్టకుండా పాఠశాలకు రావాలి
- విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

4

## పిచ్చిమొక్కల తొలగింపు

సిరి కథనానికి స్పందించిన అధికారులు




2




# ఈ హైవేపై బీకేర్‌ఫుల్!

## నేషనల్ హైవే 65పై పెరుగుతున్న ప్రమాదాలు





- ఇరుకుగా మారిన రహదారి
- బ్లాక్ స్పాట్ల వద్ద సూచికలు లేక ప్రమాదాలు
- రాత్రి వేళల్లో ప్రయాణం.. అరచేతిలో ప్రాణాలు
- రహదారి పక్కనే వాహనాల పార్కింగ్
- వాహనాలు రద్దీతో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
- ప్రయాణికులకు తప్పని నరకయాతన
- 30 కిలోమీటర్ల ప్రయాణానికి 2 గంటలు

6

సంగారెడ్డి జిల్లా పరిధిలో ముంబై 65వ నేషనల్ హైవే విస్తరణ పనుల కారణంగా ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు తెచ్చి పెడుతున్నాయి. ఇక్కడ పనులు స్పీడ్ గానే జరుగుతున్నప్పటికీ ప్రయాణికులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. ఈ జాతీయ రహదారి వెడల్పు పనుల నేపథ్యంలో లింగంపల్లి టు సంగారెడ్డి చేరుకోవాలంటే దాదాపు రెండు గంటల సమయం పడుతోంది. ఈ రోడ్డుపై ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్ వల్ల కిలో మీటర్ల పొడవునా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. సంగారెడ్డి టు లింగంపల్లి వరకు సుమారు 30 కిలోమీటర్లు ప్రయాణించడానికి 2 గంటల సమయం పడుతుంది. హైదరాబాద్ టు ముంబాయి హైవేపై నిత్యం వేలాది వాహనాలు ఆ రోడ్డు మీద వెళ్తాయి. అలాంటి రోడ్డు పైకి ఇప్పుడు వాహనదారులు రావాలి అంటేనే ఒకటికి, రెండుసార్లు ఆలోచిస్తున్నారు. లింగంపల్లి టు సంగారెడ్డి 30 కిలోమీటర్ల వరకు ఈ రోడ్డు పై ప్రయాణం చేయాల్సివస్తే అది నరకమే అని ప్రయాణికులు అంటున్నారు.

-సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)







# పిచ్చిమొక్కల తొలగింపు

- సిరి కథనానికి స్పందించిన అధికారులు

**గుమ్మడిదల రూరల్, జూలై 16 ( సిరి న్యూస్ ) :** గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు అనే కథనమును సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో ప్రచురించడం జరిగినది. హనుమాన్ టెంపుల్ వద్ద పిచ్చి మొక్కలతో నిండిపోయిందని భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుతుందన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. గ్రామ కార్యదర్శి రాంబాబు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న చెట్లను తన సిబ్బందిచే పూర్తిగా తొలగించారు. మురికి కాలువలను శుభ్రం చేయించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారం చూస్తామని గ్రామ కార్యదర్శి రాంబాబు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పీర్ల పండుగ ఉన్నందున గ్రామస్తులకు, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు


సిరి

గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు

# రైల్వే బ్రిడ్జి నిర్మాణంతో రైతులకు కష్టాలు

- పొలంపల్లి రైతులకు ఈ దారే దిక్కు
- చిన్న వర్షం పడ్డా బ్రిడ్జి కింద నిలుస్తున్న నీరు
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- రైల్వే అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టింపులేదే
- ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్న గ్రామస్తులు

**చేగుంట జులై 16,సిరి న్యూస్ :** రైల్వే అధికారులు, రైల్వే బ్రిడ్జి,ఏర్పాటు చేయడంతో రైతులు కష్టాలు పాలవుతున్నరు, వివరాలకు వెళితే. చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో జాతీయ రహదారి 44 కు వెళ్లే దారిలో నిజామాబాద్ టూ హైదరాబాద్ కు వెళ్లే రైల్వే దారిలో, రైల్వే అధికారులు, రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేశారు. పొలంపల్లి రైతులు,తమ వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే వారికీ ఈ దారే వాళ్లకు మోక్షం,ఇక్కడ చిన్న వర్షం పడ్డ బ్రిడ్జి కింద 8 అడుగుల లోతు వరకు నీళ్లు నిలవడంతో వ్యవసాయదారులు, కూలీలు,చాలా ఇబ్బందులు గురవుతున్నారు, బ్రిడ్జి అవతల వైపు తమ గ్రామస్తులకు 100 ఎకరాలు వ్యవసాయ భూమి ఉన్నదని, అక్కడ బ్రిడ్జి క్రింద వర్షం నీళ్లు రావడంతో, రైతులు తమ గ్రామం నుండి చేగుంట, టు,రెడ్డిపల్లి, మోడల్ స్కూల్,నుండి తిరిగి రావాలని, దీనితో తమకు 8 కిలోమీటర్ల దూరం తిరిగి, తమ పొలాలకు రావాల్సి ఉంటుందని, దీని ద్వారా మాకు చాలా ఇబ్బంది కి గురవుతున్నామని, ప్రతి సంవత్సరం రైల్వే అధికారులకు ఇట్టి సమస్యపై విన్నవించిన స్పందించడం లేదని, ఇప్పటికైనా అధికారులు,నాయకులు, క్షేత్రస్థాయిలో, పరిశీలించి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని,గ్రామస్తులు కోరుతున్నారు





# గవర్నర్ పర్యటన ఏర్పాటు పూర్తి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి,జూలై 16 (సిరి న్యూస్)** గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కోహెడ మండల కేంద్రంలో పర్యటన కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు. హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంకులను పంపిణీ చేయనున్న నేపద్యంలో, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించారు. నాలుగు నుంచి,ఐదు వేల మంది స్వయంసహాయక సంఘాల సభ్యులు నియోజకవర్గ వర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని,అందరికీ సరిపోయే విధంగా కుర్చీలు, వాటర్ ప్రూఫ్ షామియానా, కార్పెట్స్, ముఖ్య అతిథుల కోసం స్టేజ్ పైన ఏర్పాట్లు, ఎల్ఈడి స్క్రీన్స్, సౌండ్ సిస్టం, త్రాగునీరు వసతి, తాత్కాలిక మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు, విద్యుత్తు, జనరేటర్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ఆయా శాఖల అధికారులు, కాన్వాయ్ లో, సభాస్తలీ వద్ద అంబులెన్స్ ఏర్పాటు, మెడికల్ క్యాంప్, బ్యారీ కేడింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్తు, ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య, ఐ అండ్ పిఆర్, గ్రామీణ అభివృద్ధి, సివిల్ సప్లై, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులు, కోహెడ తాసిల్దార్ ఎంపీడీవో, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

- మహిళా స్వయం సహాయక సంఘాల అభ్యున్నతికి పెద్దపీట
- ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం
- గత పాలకులు డబుల్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారు
- ప్రజా పాలనలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం
- 10 సం.రాల పాలనలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- జిల్లా ఇన్ చార్జి మంత్రి, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- జిల్లాకు 13000 కొత్త రేషన్ కార్డుల మంజూరు, త్వరలో లబ్ధిదారులకు పంపిణీ
- మంత్రుల చేతుల మీదుగా వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ







# మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## మహిళల ఆర్థిక స్వాలంబనకు ఇందిరా మహిళా శక్తి దోహదం

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16 (సిరి న్యూస్):** స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులు గా మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి వారు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య లతో కలిసి ముఖ్య అతిథులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భముగా కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థలంబన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేస్తామంటూ కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీశారు. తప్ప ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదన్నారు. కానీ మాన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. గత పది సంవత్సరాలలో జిల్లాలో, రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డును గత ప్రభుత్వం ఇవ్వలేదని కానీ మన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంగారెడ్డి జిల్లాకు 13వేల పైచిలుకు రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ కార్డు హామీల్లో భాగంగా ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 200 యూనిట్ల ఫ్రీ కరెంటు గ్యాస్ సిలిండర్ పై రూ. 500 రాయితీ, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల మహిళలతో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి స్వయం సహాయక సంఘాల మహిళలకు ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో క్యాంటీన్ల ఏర్పాటు రాష్ట్రంలోని మొదటి పెట్రోల్ పంపు సంగారెడ్డిలో ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వాలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఒక స్వయం సహాయక సంఘం మహిళ గతంలో లక్ష రూపాయలు రుణం తీసుకున్నారని , ఈరోజు సంఘాలకు 20 లక్షల లోన్ ఇవ్వడానికి బ్యాంకు వారు రెడీగా ఉన్నట్లు చెప్పడం నాకు ఎంతో సంతోషంగా వచ్చి ఉందని మంత్రి తెలిపారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు వ్యాపారాలు చేసి రాణించి రుణాలు కట్టి ఇంకా ఎక్కువ రుణాలు తీసుకొని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా మహిళలకు మంత్రి వివేక్ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేయూత పథకం ద్వారా గత 25 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి దామోదర్ నరసింహ తెలిపారు. పొదుపు సంఘాలను ఏకం చేసి ఆర్థికంగా ఎదిగేలా రెండు వేల సంవత్సరం నుండి అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. 23 వేలకు పైగా ఉన్న స్వయం సహాయక సంఘాలకు రూ 30 కోట్ల వడ్డీ లేని రుణాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా ఒక పెద్ద పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రభుత్వం జిల్లా మండల సమైక్యలకు సహకరిస్తున్నారు. జిల్లాలోని జాతీయ రహదారుల వెంట అరెకరం నుంచి రెండు ఎకరాలు స్థలం వరకు ఆయా మండలాల చెందిన మండల సమైక్యలకు లేదా జిల్లా సమైక్యలకు అందజేసి ఆ ప్రాంతాలలో పెట్రోల్ పంపులు ఏర్పాటు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు సూచించారు.సంగారెడ్డి జిల్లా మొట్టమొదటి పెట్రోల్ బంక్ మహిళలే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎరువులు మందులు పిచికారి కోసం వినియోగించే డ్రోన్లు, ఓం మహిళా క్యాబ్ డ్రైవర్ల శిక్షణ లాంటి కార్యక్రమాలు జిల్లాలో వినూత్నంగా చేపట్టి రాష్ట్ర చరిత్రలోనే ఆదర్శంగా నిలిచినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని 23 వేల స్వయం సహాయక సంఘాలకు 30 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఏడాది 460 ఇందిరా మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటు కోసం ప్రణాళికల రూపొందించినట్లు తెలిపారు చిన్న చిన్న వ్యాపారాలను పెద్దపెద్ద వ్యాపారులుగా మార్చడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తోడ్పాటు అందిస్తుంది అన్నారు ఒకరికొకరు సహాయం చేసుకోవాలి మరియు మీకు మెప్మా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం తరఫున చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనికి తోడు అదనంగా బీమా కూడా మహిళా స్వయం సహకార సంఘాల సభ్యులకు అందుబాటులో ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు చేసినట్లు ఇప్పటివరకు జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 26 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు మహిళా సంఘాలు ముందుకు వస్తే భవిష్యత్తులో అన్ని కేజీబీవీలు ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుండి మూడు కోట్ల వరకు ఉన్న భవన నిర్మాణం పనులు సైతం అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు మహిళా శక్తి సమూహాల ద్వారా భవిష్యత్తులో అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు మహిళా శక్తి, మహిళా సమూహాల ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో కూడా విజయవంతంగా నడుపుతున్నట్లు తెలిపారు. మహిళా పెట్రోల్ బంక్ ద్వారా నెలకు దాదాపు ఐదు లక్షలవరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రుల చేతులమీదిగా సంగారెడ్డి నియోజక వర్గం లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను , మహిళా సంఘ సభ్యులకు ఋణ భీమా మరియు ప్రమాద భీమా చెక్కులను, మహిళాసంఘాలకు బ్యాక్ లింకెజీ ఋణాలను , అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడి డిఆర్ డిఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా టీఎన్జీవో సంఘం అధ్యక్షులు జావిద్ అలీ, సంఘ నాయకులు, సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో వారు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన పాత్ర, ప్రభుత్వ విధానాల అమలులో ఉద్యోగుల పాత్ర గురించి తెలిపారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, స్థానిక సమస్యలు, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై మంత్రివర్యులకు వాస్తవ పరిస్థితులను వివరించారు. టీఎన్జీవో సంఘం ప్రతినిధులతో ఉద్యోగుల అభ్యున్నతికి మద్దతుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. అలాగే, ప్రభుత్వ పాలనను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు ఉద్యోగుల సహకారం నిరంతరంగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేల్పూర్ రవి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీకాంత్, కోశాధికారి శ్రీనివాస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం యాదవ్ రెడ్డి, షకీల్, విజయ్, సాయి, వేణుమాధవ్ రమేష్, నాలుగో తరగతి ఉద్యోగాల సంఘం అధ్యక్షుడు షరీఫ్,అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

\- సంగారెడ్డి, (సిరి న్యూస్)



# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- దివ్యాంగులకు యూడిఐడి సర్టిఫికెట్ తో బహుళ ప్రయోజనాలు

**మెదక్ కలెక్టరేట్ జులై 16 (సిరి న్యూస్ )** బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయం తో ఏర్పాటు చేసిన దివ్యాంగుల యూ డి ఐ డి కార్డు మంజూరు క్యాంపును పరిశీలించి . దివ్యాంగులకు యూ డి ఐ డి సర్టిఫికెట్ తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపును,సందర్శించి. ఆసుపత్రి కార్య కలాపాలను క్యాంపులో దివ్యాంగులను పలకరిస్తూ, ఫిజియోథెరపీ యూనిట్, వృద్ధుల విభాగం రోగులతో మాట్లాడి వారి వైద్య సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ దివ్యాంగులకు పి డబ్ల్యూ డి యస్ జాతీయ డేటాబేస్‌ను రూపొందించడానికి మరియు ప్రతి వ్యక్తికి ప్రత్యేక వికలాంగుల గుర్తింపు కార్డు (యు డి ఐ డి)ను జారీ చేయడానికి వికలాంగుల కోసం ప్రత్యేక ఐ డి ప్రాజెక్ట్ అమలు చేయబడుతుందని ఇందులో భాగంగానే ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు గడిచిన నెల రోజుల్లో 300 మంది దివ్యాంగులకు యు డి ఐ డి కార్డ్స్ జారీ చేయడం జరిగిందని,స్లాట్ బుక్ చేసుకుని 150 మంది మిగిలి ఉన్నారని తెలిపారు.21 రోజుల్లో స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేసి దివ్యాంగులకు యూ డి ఐ డి కార్డ్స్ మంజూరు చేస్తామన్నారు. ఈరోజు స్లాట్ బుక్ చేసుకున్న 85 మందికి క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షించి పోర్టల్ లో డేటా ఎంట్రీ చేసి యు డి ఐ డి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. తాత్కాలిక,దీర్ఘకాలిక, వైకల్య శాతాన్ని గుర్తించి తాత్కాలిక వైకల్యాన్ని పరిగణలోకి తీసుకుని వైద్య నిపుణులతో చికిత్సలు అందిస్తున్నామన్నారు. జిల్లా ఆస్పత్రిలో రోగులకు ఎటువంటి సౌకర్యాలు అవసరమో వాటిని సమకూర్చి నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన వసతులతో రోగులకు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.ఈ డాక్టర్ సునీత, డాక్టర్ శివ దయాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే బంగారు భవిష్యత్



- విద్యార్థులు డుమ్మ కొట్టకుండా పాఠశాలకు రావాలి
- విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపాల్సిన బాధ్యత తల్లి దండ్రులదే
- కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం జూలై 16(సిరి న్యూస్)** : మెదక్ జిల్లా కొల్చారం మండలం దేశ్య తండా ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలకు రాని విద్యార్థుల గురించి ఉపాధ్యాయులను అడిగి ఆరా తీశారు. వరుసగా రెండు మూడు రోజులుగా పాఠశాలలకు రాని విద్యార్థుల ఇల్లు ఇల్లు తిరిగి పాఠశాలకు విద్యార్థులను ఎందుకు పంపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నరూ.పాఠశాలకుఒక్కరోజు డుమ్మా కొట్టకుండా ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు రావాలని సూచించారు. ప్రతీరోజు పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడిచిందన్నారు.ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారన్నారు. వ్యవసాయ పనులని ,పండుగలని ఏ ఇతర పనుల కారణంగా పిల్లలను తీసుకువెళ్లద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు స్కూల్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్‌లో చేరుతున్న లీలా గ్రూప్ చైర్మన్ మోహన్‌నాయక్

- సుమారు 500 మంది కార్యకర్తలు చేరిక
- నేడు మంత్రి వివేక్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం
- బీజేపీకి పంజా విజయ్ రాజీనామా
- కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు ?
- చక్రం తిప్పిన మైనంపల్లి హన్మంతరావు





**మెదక్ కలెక్టరేట్, జూలై 16(సిరి న్యూస్)** ప్రముఖ సంఘ సేవకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో పెద్ద ఎత్తున తన అనుచరులతో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న టువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిసింది. మోహన్ నాయక్‌తో పాటు సుమారు 500 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరనున్నారు.

### బీజేపీకి పంజా విజయ్ కుమార్ రాజీనామా.. త్వరలో కాంగ్రెస్ లోకి..?

మెదక్ నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్యే కాంటెస్టెండ్ అభ్యర్థి, మాజీ జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. బీజేపీలో తనకు గుర్తింపు లభించడం లేదని సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు చెప్పారు. గతంలో విజయ్‌కుమార్ నిజాంపేట మండల జడ్పీటీసీగా బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందారు. తదనంతరం ఆయన బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పి బీజేపీలో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్టుపై పోటీ చేయగా ఓటమి చెందారు. అనంతరం ఆయన బీజేపీలో క్రియాశీల కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. పార్టీలో తనకు సరియైన గుర్తింపు దక్కడం లేదని ఆరోపిస్తూ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇలావుండగా పంజా విజయ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నేతృత్వంలో పార్టీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# కబ్జాకు గురైన క్రీడా స్థలం స్వాధీనం






**జిన్నారం, సిరి న్యూస్ :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాకు గురైన క్రీడా స్థలం ప్రాంగణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు సంగారెడ్డి జిల్లా క్రీడా శాఖ అధికారులు, రెవిన్యూ, మున్సిపాలిటీ పోలీస్ అధికారుల సంయుక్త సహకారంతో బుధవారం స్వాధీనం చేసుకున్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 254 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమిని క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు 2015 సంవత్సరం లో నాలుగు ఎకరాల 24 గంటలు స్థలాన్ని కేటాయించింది 2017 లో క్రీడాశాఖ అధికారులు స్థలాన్ని పంచనామా చేసి క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేశారు. క్రీడాస్థలం ఖాళీగా ఉండడంతో కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి కోర్టుని ఆశ్రయించడంతో, కోర్టు అట్టి స్థలంపై పూర్తి హక్కులు క్రీడాశాఖ కే చెందుతుందని తీర్పు ఇవ్వడంతో బుధవారం ఉదయం క్రీడాశాఖ అధికారులు క్రీడా స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం 2 కోట్ల 65 లక్షల రూపాయలను కేటాయించినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రీడా ప్రాంగణానికి మహాత్మా గాంధి క్రీడా ప్రాంగణం అని నామకరణం చేసినట్టు ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో మినీ స్టేడియం పనులు చేపడుతామని క్రీడాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి కాశిం బేగ్, సీనియర్ అసిస్టెంట్ అభినవ్ కుమార్, బొల్లారం కమీషనర్ బి. కిషన్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, జిన్నారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ, మున్సిపాలిటీ ఆర్ఓ నరసింహులు, ఎస్ఐ లు దశరథ, కిష్టా రెడ్డి, వార్డు ఆఫీసర్స్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు







# నాణ్యమైన విద్యను అందించాలి

- విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధిచాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య
- గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16 (సిరి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారు విద్యార్థులకు ప్రాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పటాన్చెరు లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టోరూమ్ షోరూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య ద్వారా ఆంగ్ల భాష పై విద్యార్థులకు పట్టువచ్చేలా చర్యలు తీసుకున్నది అన్నారు. ప్రాథమిక దశ నుండి ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్ పాఠశాలలవిద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల లోవిద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ హైవేపై బీకేర్‌ఫుల్!



- నేషనల్ హైవే 65 పై పెరుగుతున్న ప్రమాదాలు
- ఇరుకుగా మారిన రహదారి
- బ్లాక్ స్పాట్ల వద్ద సూచికలు లేక ప్రమాదాలు
- రాత్రి వేళల్లో ప్రయాణం.. అరచేతిలో ప్రాణాలు
- రహదారి పక్కనే వాహనాల పార్కింగ్
- వాహనాలు రద్దీతో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
- ప్రయాణికులకు తప్పని నరకయాతన
- 30 కిలోమీటర్ల ప్రయాణానికి 2 గంటలు

**అతి వేగం.. ఇరుకు రోడ్డు.. ఎక్కడపడితే అక్కడ వాహనాల పార్కింగ్. వెరసి హైవే 65 పై ప్రయాణం నరకప్రాయంగా మారింది. రాత్రి పూట వాహనాలు నడపడం ప్రాణాలతో చెలగాటమే అవుతున్నది. హైదరాబాద్ నగర సరిహద్దులోని లింగంపల్లి నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా (సంగారెడ్డి) వరకు హైవేను ఆరు వరుసలుగా విస్తరిస్తున్నారు. ఒకవైపు రోడ్డు పనులు జరుగుతుండటంతో మరోవైపు నుంచి మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. దీంతో వాహనాలు ఒకదానికొకటి రాసుకుంటూ వేళ్లే పరిస్థితి నెలకొన్నది. ఫ్లైఓవర్లు నిర్మిస్తున్న ప్రదేశంలో మరింత ఇబ్బందికరంగా మారింది. ఒకవైపు డివైడర్. మరోవైపు రోడ్డు పక్కన పెద్ద గుంతలు ఉండటంతో వర్షాకాలంలో ఏర్పడిన నీటి గుంతలతో వాహనదారులు ఎటూ తప్పించలేని పరిస్థితి.**

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 16 (సిరి న్యూస్)**



## –వాహనాల రద్దీతో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య

హైదరాబాద్ నుంచి ముంబాయి, షిరిడి పాటు పలు నగరాల మధ్య ప్రైవేటు ట్రావెల్స్ ఎక్కువగా తిరిగుతుంటాయి. హైదరాబాద్-ముంబాయి నగరాల మధ్య 65వ నంబరు హైవేనే ప్రధాన రహదారిమార్గం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఇక కర్ణాటక నుంచి కూడా నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు హైదరాబాద్కు రాకపోకలు సాగిస్తుంటాయి. సాయంత్రమైందంటే రద్దీ మరింత పెరిటి గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతున్నది. విస్తరణ పనులు కొనసాగుతుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనం వెనుకాలే మరో వాహనం వరుస కట్టడంతో కిలోమీటరు దూరానికి అరగంట పడుతోంది. ఇది చాలదన్నట్లు జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంకులు, హోటళ్ల వద్ద భారీ వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేస్తున్నారు. అసలే ఇరుకుగా మారిన రోడ్డుపై వాహనాలు నిలుపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గంటల తరబడి భారీ వాహనాలు రోడ్డు పక్కన పార్కింగ్ చేస్తున్నా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదు.



## బ్లాక్ స్పాట్ల వద్ద సూచికలు లేక ప్రమాదాలు

సంగారెడ్డి జిల్లాలో 65వ నంబరు జాతీయ రహదారిపై పోలీసులు కొన్ని బ్లాక్ స్పాట్లను గుర్తించారు. పటాన్చెరు ఆర్టీసీ బస్టాండ్, ముత్తంగి స్వీట్పోర్ట్ హోటల్, ముత్తంగి గ్రామం, ఇస్నాపూర్ చౌరస్తా, లక్షారం గేట్, నోవాపాన్ చౌరస్తా, రుద్రారం గ్రామాలను ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు. సంగారెడ్డి రూరల్ పోలీస్టేషన్ పరిధిలోని కవలంపేట, కంది, జమ్మి దాబా, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కొండాపూర్ పోలీస్టేషన్ పరిధిలోని మల్కాపూర్ చౌరస్తా, సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సదాశివపేట బస్టాండ్, నందికంది, ఎంఆర్ఎఫ్ కాలనీ, కోహీర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దిగ్వాల్, సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామాలను కూడా బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు. ఆయా ప్రదేశాల్లో ఇదివరకు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను రోడ్డు విస్తరణ కారణంగా తొలగించారు. నెలల తరబడి పనులు కొనసాగుతున్నా ప్రమాద సూచికలుగానీ, బోర్డులుగానీ ఏర్పాటు చేయలేదు. దీంతో, వాహనదారులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారు.

### జాతీయ రహదారి 65 పై జరిగిన ప్రమాదాల సంఖ్య

సంగారెడ్డి జిల్లాలో 2024 సంవత్సరంలో మొత్తం 852 ప్రమాదాలు జరిగాయి. 384 మంది మృత్యువాతపడగా 913 మంది క్షతగాత్రులయ్యారు. 2025లో ఇప్పటి వరకు 401 ప్రమాదాల్లో 196 మంది మృతిచెందారు. 486 మంది గాయపడ్డారు. ఇందులో అత్యధికంగా నేషనల్ హైవే 65పై జరిగినవే ఎక్కువ.




## రోడ్డు విస్తరణ పనుల దృశ్య వాహనాల దారి మళ్లింపు

ఉదయం వెళ్లేటప్పుడు లేని దారి మళ్లింపులు సాయంత్రం తిరుగు ప్రయాణికల్లా చీకట్లో వచ్చే రెగ్యులర్ ప్రయాణికులు డ్రైవర్లకు కూడా ఆకస్మిక దారి మళ్లింపులు, వేగంగా జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు, ప్రధాన దారిని మూసివేసి సర్వీసు దారుల్లో వాహనాలను వదలడంతో రోజువారి వాహనదారులకు, ప్రయాణికులకు ఈ మార్గంలో ప్రయాణించాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. రాత్రి వేలల్లో రోడ్డు విస్తరణ పనుల కారణంగా ఏర్పడిన గుంతలు, దానికి తోడు వర్షపు నీళ్ళు నిలిచి ఆ గుంతలు పెద్దవిగా మారి ప్రమాదకరంగా మారాయి. సరైన సూచికలు, ప్రమాద హెచ్చరికలు, రాత్రి వేళల్లో వచ్చే వాహనాలకు సరిగా కనపడకపోవడంతో తరచూ ప్రమాదాలు ఈ మార్గంలో చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రాత్రివేళలలో జరిగే ప్రమాద నివారణ ఏపాటలను చేయాలని పలువురు కోరుతున్నారు.





# మహిళా శక్తికి నిదర్శనం కలెక్టర్ ప్రావీణ్య

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు రూరల్ జూలై 16 (సిరి న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరం అని ఒక మహిళ చదువుతో పాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి నిదర్శనం. అని అన్నారు. ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని, భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందే అన్నారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోంది. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలియజేశారు.

**నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం**

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుంది. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచారు. భవిష్యత్తులోనూ పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి కలెక్టర్ సంపూర్ణ సహకారం అందించాలని పటాన్చెర ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

# ఇలాగైతే మంటలార్పేదెలా?




**నారాయణఖేడ్ జూలై 16 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇది ఒకటే ఫైర్ స్టేషన్ దినికే నిలువ నీడ లేదు. వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ దీనంగా తయారయ్యింది. మంటల్లో నుంచి ప్రజల ఆస్తులను కాపాడే ఫైర్ ఇంజన్ కి నిలువ నీడ లేకుండా పోయింది. సొంత భవనం లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని తాత్కాలికంగా సమకూర్చడంతో అదే కొన్ని సంవత్సరాలుగా పెర్మనెంట్ గా కొనసాగుతోంది. అందులోనే అగ్నిమాపక సిబ్బంది తలదాచుకుంటున్నారు. వారికి కూడా సరియైన వసతులు లేకపోవడంతో నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు ఉండే ఓ సెటరు లాంటి గది ముందే రేకుల షెడ్డు కొట్టి అందులోనే అగ్నిమాపక వాహనాన్ని నిలిపారు. కానీ ఆ రేకులు మొత్తం గాలికి లేచిపోయి చిందర వందర పడడంతో చూసినవారికి ఈ వాహనం అసలు పని చేస్తుందా లేదా అన్న సందిగ్ధంలో పడుతున్నారు. వర్షంలో తడుస్తూ ఎండలో ఎండుతూ ప్రజల ఆస్తులను కాపాడే వాహనానికి రక్షణ లేకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ఫైర్ సిబ్బంది కి కూడా సరియైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదైనా అగ్నికి ఆహుతి అవుతుందంటే వాటర్ నింపుకోవడానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని డబల్ బెడ్ రూమ్ వద్దనున్న మిషన్ భగీరథ నీళ్లు నింపుకొని వచ్చి మంటలను ఆర్పుతున్నారు.పై అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకొని సొంత భవనాన్ని నిర్మించి ప్రజల ఆస్తిని బుగ్గిపాలు కాకుండా రక్షించాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్ జూలై 16 (సిరి న్యూస్)** మగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తాండకు చెందిన బీఆర్ఎస్ నాయకులు 10 మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ మాక్సుద్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీలో చేరారు.వీరికి మాక్సుధ్కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాక్సుధ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాలు మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.మన మండలాన్ని మరింతగా అభివృద్ది చేసుకుందామన్నారు. తాజా మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొంతపల్లిలో విద్యార్థులకు

# టై, బెల్టుల పంపిణీ



**గుమ్మడిదల, జులై 16 (సిరి న్యూస్):**( గుమ్మడిదల పురపాలక సంఘం లోని బొంతపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేశారు. బుధవారం బొంతపల్లి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగటి అంజయ్య తన సొంత డబ్బులతో పాఠశాల విద్యార్థుల కొరకు టై, బెల్ట్ లను గుమ్మడిదల మండల విద్యాధికారి రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధవహిస్తూ, పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను, హాజరు శాతాన్ని, క్రమశిక్షణ అలవాటు పెంచే దిశగా బహుకరిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్ కుమార్, టేకులపల్లి సునీత, అపర్ణ, బుజ్జి భాయ్, కవిత, నిర్మల పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూతోనే

# సమస్యల పరిష్కారం

**పటాన్ చెరువు, జూలై 16 (సిరి న్యూస్) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో నాటి నుండి నేటి వరకు కేవలం పి ఆర్ టి యు సంఘం ఒక్కటే ముందుండి పోరాటం చేస్తుందని, అందుకే అందరు దానిని మొనగాడి సంఘం గా చెబుతుంటారని పటాన్ చెరువు పి ఆర్ టీ యు శాఖ అధ్యక్షులు మహారెడ్డి విఠల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలో ని పటాన్ చెరువు పట్టణం లో ని స్కూల్ల తో పాటు వివిధ గ్రామాలలో పర్యటించి ఉపాధ్యాయ ల నుండి పి ఆర్ టీ యు సభత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విఠల్ రెడ్డి తో పాటు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కేవి రవీందర్, దేవదాస్ గౌడ్, ఎస్. రామానుజం, జిల్లా ఉపాధ్యక్షులు అరవింద్ కుమార్ గౌడ్, మండల అసోసియేట్ అధ్యక్షులు దేవిదాసు, మండల ఉపాధ్యక్షులు ధన్ రాజ్, కార్యదర్శి, సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి డిపో నుంచి దైవ దర్శన
# టూర్ ఆర్టీసీ ప్యాకేజీలు







**సంగారెడ్డి, జులై 16 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణ ప్రాంతంలోని ప్రజలు పుణ్య క్షేత్రాలను దర్శించుకొనుటకు స్పెషల్ దైవ దర్శనం టూర్ ప్యాకేజీలు తీసుకొచ్చినట్లు సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జూలై 22 మంగళవారం రోజు ఉదయం 6 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి అదే రోజు రాత్రి 10 గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందని సంగారెడ్డి నుండి బయలుదేరి వర్గల్ సరస్వతి అమ్మవారి దేవస్థానం, యాదగిరిగుట్ట దేవస్థానం స్వర్ణగిరి టెంపుల్ దేవాలయాలను ఒకేరోజు దర్శించుకునేందుకు ఎక్స్ప్రెస్ లో కేవలం పెద్దలకు 500 రూ, పిల్లలకు 350 రూపాయలు వర్తిస్తాయని తెలిపారు. రెండవ ప్యాకేజీ సంగారెడ్డి నుండి బయలుదేరి ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి టెంపుల్, వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం నూ దర్శించుకుంటూ ఎక్స్ప్రెస్ ప్యాకేజీ రెండు రోజులకు గాను పెద్దలకు రూ.900, పిల్లలకు రూ.600, చెల్లించాలని సూచించారు. జూలై 25 శుక్రవారం రోజు రాత్రి 10 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి జూలై 26 శనివారం రాత్రి ఎన్ని గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందని జులై 29 మంగళవారం రోజు రాత్రి 10 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి 30 జూలై బుధవారం రాత్రి 8 గంటలకు సంగారెడ్డి చేరుకుంటుందని సంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు భక్తులు ఈ సదవకాశం వినియోగించుకొని పైన తెలిపిన దేవాలయాలను దర్శించుకోవాలని కోరారు. వివరాలు డిపో మేనేజర్, 9959 226267, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 939 8690602, లక్రాం టి ఐ-738 2831275, బస్ స్టేషన్ కంట్రోలర్, 9966907299, సంప్రదించాలని కోరారు.

## కొత్తూరు పాఠశాలలో ఎంఈఓ తనిఖీ

**కోహిర్ మండల్ జూలై 16 (సిరి న్యూస్)** సంగారెడ్డి: కోహిర్ మండలం కొత్తూరు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి ద్వారా ఆటపాటలతో విద్యార్థులకు బోధించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం నాణ్యతగా వండించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన
## వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ సభ్యులు



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16 (సిరి న్యూస్):** స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి సమర్పించిన స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమిది పురం మహేష్ కుమార్, మంత్రికి స్థానిక సంస్థల్లో వికలాంగులకు నామినేటర్ సభ్యులుగా నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, నివేదిక సమర్పించాలని కోరినాము. వికలాంగులు కూడా సమాజంలో సమాన పౌరులే. దేశ నిర్మాణంలో కీలక భాగస్వాములు అయినప్పటికీ స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరం. వికలాంగుల హక్కుల చట్టం 2016, ఐక్యరాజ్యసమితి వికలాంగుల హక్కుల చట్టం ఎన్పిపిఆర్డి లోని మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీలో మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు పురపాలిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్ వంటి స్థానిక సంస్థల నామినేటెడ్ పదవుల్లో అర్హులైన వికలాంగులకు నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది వికలాంగులు ఉన్నారు. వీరితో పాటు వారి కుటుంబీకులను కలుపుకొని 80 లక్షల పైగా జనాభా ఉంది కానీ రాజకీయంగా స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం లేకపోవడం వలన చట్టాల అమలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. తమరు జిల్లా ఇన్చార్జి కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగాని వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా తగిన మార్గదర్శకాలను రూపొందించేలా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి దివ్యాంగులకు న్యాయం, తోడ్పాటు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. దానికి ఇన్చార్జ్ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వంతో చర్చిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంలో స్థానిక సంస్థలు వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమిది పురం మహేష్ కుమార్, డేవిడ్, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాంరెడ్డికి పరామర్శ



**జహీరాబాద్ జూలై 16 (సిరి న్యూస్)** జహీరాబాద్ పట్టణం రంజోల్ గ్రామ మాజీ సర్పంచ్ కొత్త రాంరెడ్డి గారిని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు ఈ రోజు నక్షత్ర వెంచర్ లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు బాల్ రాజ్, చెంగల్ జైపాల్, పెంటన్న, భరత్ రెడ్డి,లు ఉన్నారు

## నేటివ్ ఇండియన్స్ వాలంటీర్స్ ఫోర్స్
## సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సాయి కుమార్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16 (సిరి న్యూస్) :**నేటివ్ ఇండియన్స్ వాలెంటైర్స్ ఫోర్స్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తలారి సాయి కుమార్ ను నియమించిన జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ములనివాసుల హక్కులను సంస్కృతిని కాపడుకునేందుకు కృషి చేయాలని అలాగే ఎన్ ఐ ఎఫ్ సంస్థ కొరకు నాలో శక్తి ఉన్నంతవరకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసం పనిచేస్తూ అలాగే నాకు అప్పచెప్పిన బాధ్యతల ప్రకారం సంగారెడ్డి జిల్లాలో మండలాల్లో ప్రతి గ్రామంలో సుమారు పదివేల మందిని వాలంటీర్లుగా తయారు చేస్తానని అవసరమైతే ఏ సమస్యకైనా నిలబడి పోరాడుతానని అలాంటి శక్తివంతమైన ఫోర్సును తయారు చేస్తూ నిరంతరం ప్రతి పల్లెల్లో ప్రతి మండలాల్లో వారి సమస్యలను జిల్లా స్థాయికి మరియు రాష్ట్రస్థాయికి తీసుకెళ్తూ వారికోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేటివ్ ఇండియన్ వాలంటీర్స్ ఫోర్స్ రాష్ట్ర చీఫ్ పల్పనూరు శేఖర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విక్రమ్, ఉపాధ్యక్షులు కందుకూరి కృష్ణ, నీలి దండు రాష్ట్ర అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**గుమ్మడిదల రూరల్, జూలై 16 ( సిరి న్యూస్) :**గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో ప్రారంభం కానున్న పీర్ల పండుగ సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అలీ అబ్బాస్ పీర్ల పండుగ జాతర సందర్భంగా గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అలీ అబ్బాస్ పీర్లను పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు. మాజీ ఉపసర్పంచ్ తలారి దయానంద్, వార్డు సభ్యులు యాట దయానంద్, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.



# మీ భవిష్యత్ మీ చేతిలోనే



- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బంగాళా భారతి

**సదాశివపేట. జులై 16 (సిరి న్యూస్)** (గవర్నమెంట్ డిగ్రీ కాలేజి సదాశివపేట లో బుధవారం నాడు 2025 -26 అకడమిక్ ఇయర్ లో జాయిన్ అయినా బిఏ బీకాం బీఎస్సీ బిబి ఏ కోర్సులలో మొదటి సంవత్సరము జాయిన్ అయినా విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బంగాళాభారతి అధ్యక్షతన ఓరియంటేషన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు కోర్సులు స్కాలర్షిప్లు మొదలగు వాటి గురించి చెప్పినారు శ్రద్ధగా చదువుకుని నైపుణ్యతను మెరుగుపరుచుకొని జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడి కళాశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని కళాశాలలో ర్యాగింగ్, మత్తు పదార్థాలు వాడకం అవుటర్స్ కళాశాల అనుమతి లేకుండారావటం మొదలైనవి నిషిద్ధమని చెప్పారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్దులు ఐక్యసి కోఆర్డినేటర్ సారవయ్య, డాక్టర్ పి మురళీ కృష్ణ, శకుంతల, మంజుల, రాజిరెడ్డి, శంకరయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్చెరు రూరల్, జూలై 16 (సిరి న్యూస్):** పటాన్చెరువు నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి విజయోస్తావాల కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అంతేకాకుండా మహిళలు అభివృద్ధిలో ఆకాశమే హద్దుగా సాగిపోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామిక రంగంలో చిన్న తరహా, మధ్య తరహా, కుటీర పరిశ్రమల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని, మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా పొందే రుణాలను సద్వినియోగ పరచుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని సూచించారు. దీంతోపాటు రాజకీయ రంగంలో సైతం మహిళలకు బిజెపి పార్టీ పెద్దపీట వేస్తుందని అన్నారు. కుటుంబాల్లో ఆర్థిక సమానత్వం మహిళల ద్వారానే సాధ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి అన్నారు.

# గొల్లకేరి పద్మశాలి భవనం పేటలోని పద్మశాలీలందరిది



- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం

**సదాశివపేట, జులై 16 (సిరి న్యూస్)** సదాశివపేట పట్టణంలోని పద్మశాలీలందరికీ సంబంధించిన పద్మశాలి భవనాన్ని గొల్ల కేరి పద్మశాలి కుల దైవానికి సంబంధించిన కొందరు వ్యక్తులు మాదేనని మాపైన చేస్తున్న దౌర్జన్యం పై చట్టపరమైన చర్య తీసుకొని పట్టణ పద్మశాలి కుల దైవానికి సహాయం చేయగలరని సి ఐ వెంకటేశం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో పద్మశాలీలకు సంబంధించిన గతంలో నాలుగు కులదైవాలు ఉండేవి అలాంటి సమయంలో పట్టణంలోని అన్ని కులదైవాలకు సంబంధించిన పెద్దమనుషులు మా కులము యొక్క అభివృద్ధి కొరకు గొల్ల కేరి యందు కొంత స్థలము ఖరీదు చేసి ఉంచారు. ఈ స్థలము సదాశివపేట పద్మశాలి అందరికీ సంబంధించినవి దీనినే ధ్రువపరిచే డాక్యుమెంటు నెంబర్ 131/1982 ఇప్పి స్థలం మున్సిపాలిటీ యందు పద్మశాలి యువజన సంఘం పేరుపైన ముటేషన్ కాబడి ఉన్నది. అయితే దీనిని గొల్ల కేరి లోని చింత గోపాల్ ,మధునాల నర్సింహులు, చింత ఆనంద్ అనే వ్యక్తులు ఇది మాదే అని వాదిస్తున్నారు మేము వెళ్లి ఇది అందరికీ సంబంధించినదని చెబితే మాపై దౌర్జన్యం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తారో వెళ్ళండి ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి ఇది మాదే అని మూర్ఖంగా వాదిస్తున్నారు. కావున తమరు మాకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయగలరని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి కోశాధికారి గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నక్క పప్పీ, మునిపల్లి రామకృష్ణ, గుండు రవి, పట్నం సురేష్, గున్నాల సత్యం, గడీల బాబు, పొన్న మారుతి పాల్గొన్నారు.

# కరుణించని వరుణుడు

- ఆందోళన చెందుతున్న రైతులు



**జహీరాబాద్ జూలై 16 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో మే నెలలో ముందస్తు వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సాగుకు సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా జూన్ నెలలో అల్లం,పత్తి,సాగు చేశారు సాగు చేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడకపోవడంతో వేసిన పంటలు వాడి పోతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఎండలు కూడా పెరగడంతో మొలచిన మొలకలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక ఎకరాక పత్తికి 10 వేలు నుండి 20వేల రూపాయల వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టామని ముఖ్యంగా జహీరాబాద్ లో అల్లం కు 80 వేల నుండి 120 వేల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలన్నీ ఎండిపోతాయని కావున వ్యవసాయ అధికారులు పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు..

# రవీంద్ర నగర్ కాలనీలో బోనాల ఊరేగింపు

**సదాశివపేట. జులై 16 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని 23వ వార్డు రవీంద్రనగర్ లో పోచమ్మ దేవాలయం బోనాలు కోదూరు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఊరేగింపు చేయించడం జరిగింది. మహిళలు బోనాలు అలంకరించి భక్తిశ్రద్ధలతో బోనాలను ఊరేగింపుగా దుర్గమ్మ మందిరం వరకు వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. పోతరాజు విన్యాసాలతో యువకులు ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోచమ్మ దేవాలయం కమిటీ మెంబర్స్ పాండు నాగరాజు, శివ, సుధాకర్, రవి, సురేష్, భవాని శ్రీను, దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



మాజీ కౌన్సిలర్లు చిరు, కోహూరు శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, గుండు రవి, కాంగ్రెస్ నాయకులు సునంద్, రాములు గౌడ్ పాల్గొన్నారు. అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని మనసారా కోరుకున్నారు.

# ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**నర్సాపూర్ జూలై 16 (సిరి న్యూస్) :** బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్న తరుణ్(20) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు తరుణ్ స్వస్థలం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం, నర్సాపూర్ పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటు చదువుకుంటున్న తరుణ్ సెలవుల అనంతరం రెండు రోజుల క్రితం హాస్టల్ వచ్చారని కళాశాలకు వెళ్లకుండా రూమ్ లోనే ఉన్నారని ఎవరు లేని సమయంలో బుధవారం హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని స్నేహితులు తెలిపారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆత్మహత్యకు గల కారణాలు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది..

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి




- మెదక్ మండలంలో ప్రారంభమైన పీఆర్‌టీయూ సభ్యత్వం

**మెదక్ టౌన్ జూలై 16 (సిరి న్యూస్)** పిఆర్టియు. టిఎస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల శ్రీనివాస్, సామ్య నాయక్ మెదక్ మండలంలో ప్రారంభమైన పిఆర్టియు 2025 సంవత్సరం కు గాను సభ్యత్వ నమోదు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పిఆర్టియు టీఎస్ సంఘం కృషి చేస్తుందని, మెదక్ జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ అన్నారు. బుధవారం మెదక్ మండల పరిధిలోని మాచవరం ఉన్నత పాఠశాల, మంభోజిపల్లి, రాజుపల్లి, మక్త భూపతిపూర్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షిరిగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం ముందు ఉంటుందని, బదిలీలకు ప్రమోషన్లకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడంలో, తనదైన ముద్ర వేసి ప్రభుత్వాన్ని ఒప్పించిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పి ఆర్టియు లో సభ్యులుగా నమోదు చేసుకొని సంఘాన్ని బలోపేతం చేయవలసిందిగా కోరారు. రాబోయే కాలంలో ఈ హెచ్ ఎస్ విధానాన్ని నూతన పద్ధతిలో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర, మండల బాధ్యులు కొంగోటి శ్రీనివాస్, గోపీచంద్, సత్యనారాయణ రెడ్డి ఎల్ .మల్లారెడ్డి, సతీష్ రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్

**మెదక్ జోన్ జూలై 16 ( సిరిన్యూస్)** గత ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో రమాదేవికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భారత విద్యార్థి ఫెడరేషన్ మెదక్ జిల్లా కమిటీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ఎవరి బిక్ష కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉండటం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధిస్తుంది అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి 8145 కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంతేకాకుండా భారత దేశంలోనే విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం అన్నారు ప్రజా పాలన పేరు తో మాయమాటలు చెప్పుతూ కాలం గడుపుతుందన్నారు అదేవిధంగా స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయి. ఈ సమస్యపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు .సకాలంలో స్కాలర్షిప్స్ రాక విద్యార్థుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ సకాలంలో చెల్లించకపోతే, విద్యార్థులు తమ కళాశాల ఫీజులను స్వంతంగా చెల్లించలేక, విద్యను మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుంది. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు సకాలంలో చెల్లించకపోతే, కళాశాలలు విశ్వవిద్యాలయాలు ఆర్థిక సంక్షోభంలో కొరిగిపోతాయి. ఇది విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది, ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం అవుతాయి, మౌలిక సదుపాయాల అభివృద్ధి స్తంభిస్తుంది. ఈ విధంగా, ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా వ్యవస్థ మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తుంది. ఫీజు రియంబర్స్మెంట్



స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం అనేది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం, అసమర్థత,స్పష్టంగా కనబడుతుందని అన్నారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ బాధ్యులు అజయ్ టౌన్ కార్యదర్శి కార్తీక్ నాయకులు బస్వలింగం. నితిన్ .రాజు కిరణ్ రాజు రవి రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి సీటు




**వెల్దుర్తి జూలై 16 (సిరి న్యూస్):** బుధవారం విడుదల చేసిన రెండవ జాబితాలో ట్రిబుల్ ఐటీకి వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన హనుమాద్రి చంద్రవర్దన్ గౌడ్,ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి యాదగిరి హర్షం వ్యక్తం చేశారు.మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి గ్రామానికి చెందిన విద్యార్థి హనుమాద్రి చంద్రవర్దన్ గౌడ్ బసర లోని త్రిపుల్ ఐటికి ఎంపికైనందుకు గాను, మండల విద్యాధికారి ఏ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు ఉపాధ్యాయులు చంద్రవర్దన్ ను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో మంచి స్థానం కి ఎదగాలని తెలియజేసారు.సీటు సాధించిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# వైద్య శిబిరం విజయవంతం



**సిద్దిపేట టౌన్, జూలై 16 (సిరి న్యూస్)** గీతా పారిశ్రామిక సహకార సంఘం సిద్దిపేట వారు ఏర్పాటు చేసిన కీళ్ల నొప్పుల ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని సంఘ అధ్యక్షులు లాల్ బహదూర్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కీళ్ల వైద్య నిపుణులు విక్రమ్ నేతృత్వంలో ఈ వైద్య శిబిరం స్థానిక ఎల్లమ్మ గుడి హాల్లో నిర్వహించారు. ఊహించిన దానికన్నా ఎక్కువమంది శిబిరానికి హాజరయ్యారని డాక్టర్ విక్రమ్ తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించామని అలాగే శస్త్ర చికిత్స కోసం సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క శ్రీనివాస్, పల్లె బాలకిషన్, గాధగోని సత్యం, పల్లె చంద్రశేఖర్, పల్లె శంకర్, రామంచ మల్లేశం, పల్లెఅనిల్ సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 16 (సిరి న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పలువురు బిఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ తో కలిసి పార్టీలోకి చేరిన వారికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సామాజిక న్యాయం దిశగా పాలన చేస్తు అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు.



# గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి

**కౌడిపల్లి జులై 16( సిరి న్యూస్)** మండల పరిధిలో ని భుజిరం పేట మాజీ ఎంపిటిసి నాయికోటి సత్తయ్య 75 బుధవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు సత్తయ్య అంత్యక్రియలు భుజంపేటలో నిర్వహించారు ఈ అంత్యక్రియలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు సీనియర్ నాయకుని కోల్పోవడం దురదృష్టకరమన్నారు ఏమి వెంట మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, పోల నవీన్ కుమార్ ,గుంజరి ప్రవీణ్ కుమార్, అల్మాయిపేట ఎల్లం గ్రామస్థులు, ఉన్నారు.

# ఎరువుల వాడకంపై అవగాహన అవసరం



- పిఎస్బి పాస్ఫరస్ సాల్వలైజ్ బ్యాక్టీరియా ఉపయోగించే విధానం శాస్త్రవేత్తల పరిశీలన

**కొల్చారం, జులై 16 (సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు కృష్ణ పొలంలో పిఎస్బి పాస్ఫరస్ సాల్వలైజ్ బ్యాక్టీరియా ఉపయోగించే విధానం దాని లాభాలపైన కెవికె సైంటిస్ట్ రవికుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్ మరియు రైతుల సమక్షంలో రైతులకి క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించడం జరిగింది రైతులు అధికంగా ఉపయోగిస్తున్న భస్వరపు ఎరువుల వలన నేలలో బాస్వారపు నిలువలు అధిక మోతాదులో ఉన్నట్టు గమనించడం జరిగిందనీ ఈ విధంగా నెలలో భాస్వరపు నిలువలు పెరిగినప్పుడు మొక్కకు కావలసిన సూక్ష్మ పోషకాలు అనగా జింకు బోరాన్ మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా మొక్క ఎదుగుదల లోపించడం జరుగుతుంది అలాగే నేల పైపోర గట్టిగా ఏర్పడటం జరుగుతది కావున రైతులు ఈ పిఎస్బి పాస్వరస్ సాల్బ్లైజేడ్ బ్యాక్టీరియా ఒక లీటరు 180 రూపాయలకు మనకు మార్కెట్లో దొరుకుతుంది కృషి విజ్ఞాన కేంద్రం తునికిలో కూడా అందుబాటులో ఉందని రైతులు తప్పకుండా ఈ పి ఎస్ బి ని ఉపయోగించి నేలలో మొక్కకు అందని రూపంలో స్థిరంగా ఉన్న భాస్కరాన్ని మొక్కలకు అందే విధంగా చేయవచ్చని అలాగే బాస్వరం ఎరువు పై పెట్టే ఖర్చును తర్వాత పంటకి భాస్కర్ తగ్గించడం వల్ల ఖర్చు తగ్గించుకోవచ్చని భాస్వరం విలువలు తగ్గడం వల్ల నేలా గుల్లబడటం జరుగుతుంది నీరు భాగా నేల అడుగు పోరోల్లోకి ఇన్కడం జరుగుతుంది అని అలాగే సూక్ష్మ పోషకాలు కూడా మొక్కకు కావలసినంత అందడం జరుగుతుంది కావున రైతులందరూ ఈ పి ఎస్ బి వినియోగించాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

# దూర విద్య ద్వారా పీజీలో ప్రవేశాలు

- మెదక్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ హుస్సేన్

**మెదక్ టౌన్ జూలై 16 (సిరి న్యూస్)**(ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న ప్రొఫెసర్ జి. రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీ ఆర్ ఆర్ సి డి ఈ) నుండి వివిధ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మొదటి ఫేస్ నోటిఫికేషన్ విడుదల చేయబడిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ బుధవారం తెలిపారు. అభ్యర్థులు జూలై 7వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఆన్లైన్‌లో www.oucde.net వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్రభుత్వ



డిగ్రీ కళాశాల మెదక్ లో ఉన్న అధ్యయన కేంద్రాన్ని సంప్రదించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఫీజు చెల్లింపు ద్వారా అడ్మిషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. మెదక్ పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్‌లోని పి జి ఆర్ ఆర్ సి డి ఈ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్ట భద్రత కల్పించాలి



**అల్లాదుర్గం. జూలై 16 (సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్ట భద్రత కల్పించి చిత్తశుద్ధి చాటుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పరి సాయికుమార్ అన్నారు.. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో అధికారంలోకి వచ్చాక 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలుకు చట్టబద్ధత కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.. అలాగే విద్య, ఉద్యోగాలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టం తేవాలన్నారు. చట్టబద్ధతలేని ఆర్డినెన్స్ వల్ల ఒరిగేదేమీ లేదని గతంలో కేరళ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు పెంచాలని చేసిన ప్రయత్నాలు కోర్టులు అడ్డుపడ్డ సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ఈ ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ లేదని స్థానిక సంస్థల ఎన్నికల కోసం కంటి తుడుపు చర్యగా ఆర్డినెన్స్ తేవడం వల్ల ఒరిగేదేమీ లేదని, బీసీలకు అన్యాయం చేయడమే అవుతుందని విమర్శించారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తర్వాత ఈ డ్రామాలు ఏమిటని ప్రశ్నించారు. గత 20 నెలల నుండి బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని, బీసీలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 42 శాతం రిజర్వేషన్లు అమలుకు చట్టబద్ధత కల్పించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# చండీ యాగం పూర్ణాహుతికి తరలివెళ్లిన పేట అర్చకులు



**పెద్ద శంకరంపేట జూలై 16( సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యం లో అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్. వాసుదేవ శర్మ సారథ్యం లో మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ. శలాక. రాజేశ్వర్ శర్మ పిలుపు మేరకు హైద్రాబాద్ కాచిగూడ తులజభవన్ ధర్మ శాల లో లోక కళ్యాణార్థం 108 ఋత్విక్కుల తో పంచ కుండాత్మక మహా చండీ యాగం మరియు కుబేర పాశుపత హోమం నిర్వహిస్తున్న సందర్భంగా యాగ సందర్శనార్థం పెద్ద శంకరం పేట చెందిన అర్చకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ.గుడి. చంద్రశేఖర్. ఆర్.కృష్ణ శర్మ, గుడి. సంతోష్ కుమార్, కొక్కొండ.గిరిధర్. గుడి. రామన్న. మంతా. సంగమేశ్వర. రాజ్ కుమార్ తదితరులు తరలి వెళ్లారు..ఈ సందర్భంగా గుడి. చంద్రశేఖర్ మాట్లాడుతూ. సస్యానుకూల వర్షముల చేత రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని లోక కళ్యాణార్థం ఈ యాగం నిర్వహిస్తున్నామని ఇట్టి మహా చండీ యాగాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి. కొండా. సురేఖ గారు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభం చేసి 3 రోజుల పాటు వేలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించి నేడు యాగ సమాప్తి మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్నామని తెలిపినారు.

## మనోహరాబాద్ తహసీల్దార్‌గా ఆంజనేయులు

**మనోహరాబాద్, జులై 16( సిరి న్యూస్)** మనోహరాబాద్ తహసిల్దార్ గా ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తూప్రాన్ తాసిల్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కౌడిపల్లి మండల తాసిల్దార్ గా ఉన్న ఆంజనేయులు ఇక్కడికి బదిలీపై వచ్చారు. రెవెన్యూ కార్యాలయంలో ఆయన బాధితులు స్వీకరించారు.



# గౌతోజిగూడెంలో కేంద్ర ఎన్‌ఎల్‌ఎం బృందం పర్యటన



**మనోహరాబాద్, జూలై 16 (సిరి న్యూస్) :** మండలంలోని గౌతోజిగూడెం గ్రామంలో బుధవారం కేంద్ర ఎన్ఎల్ఎం బృందం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పైన వివరాలు సేకరించారు. ముఖ్యంగా పీఎం ఆవాస్ యోజన పెన్షన్, ఎస్ హెచ్ జి మహిళా ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. వీటికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎల్ ఎం టిమ్ లీడర్ సురంజన రెడ్డి , డి ఆర్ డి ఏ. హెచ్ ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి , డిప్యూటీ ఈ ఈ విజయప్రకాష్ , హౌసింగ్ ఏ ఈ స్మైలీ , ఈజీఎస్ ఏపిఓ ఆదినారాయణ, తాజా మాజీ ఉప సర్పంచ్ రేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు



**పెద్ద శంకరంపేట జులై 16 (సిరి న్యూస్)** ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారి లీవ్ పామ్ కంపెనీ వారి చేతుల మీదుగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం.వినయ్ కుమార్ శర్మ, విజయ్ కుమార్ శర్మ పెద్ద శంకరంపేట మండల పరిధిలో బుజ్రంపల్లి గ్రామం పొలంలో ప్రారంభించడం జరిగింది. ఉద్యాన అధికారి సంతోష్ మాట్లాడుతూ మండలంలో వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు డ్రిప్పు కు 90% రాయితీలు ఇస్తుందని వరి కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణ మాట్లాడుతూ శంకరంపేటలో ఆయిల్ ఫామ్ సాగుకు నేలలు అనుకూలంగా ఉన్నాయని ఆసక్తి గల రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు. లీవ్ పామ్ కంపెనీ మేనేజర్ కృష్ణారావు, అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, వ్యవసాయ విస్తరణ అధికారులు వినీత్, మమత , రైతులు పాల్గొన్నారు

# 11వ తెలంగాణ స్టేట్ జూనియర్స్, సీనియర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ 2025


• ఇందిరాగాంధీ స్టేడియం మెదక్




**మెదక్ టౌన్, జూలై 16 (సిరి న్యూస్) :** మెదక్ ఇందిరాగాంధీ అథ్లెటిక్స్ స్టేడియం నందు శనివారం ఉదయము 9 గంటలకు మెదక్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో ఎంపికలు జరుగుతాయని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అండర్ 14,16, 18,20 బాల,బాలికలకు మూడు విభాగాల్లో జేమ్స్, క్రోస్,రన్స్ లోఎంపికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆగస్టు నెలలో వరంగల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటరమణ, మధుసూదన్ లు తెలిపారు. క్రీడాకారులు ముఖ్య గమనిక ఆసక్తి కలిగిన అభ్యర్థులు అథ్లెటిక్స్ పోటీలకు వచ్చేటప్పుడు వయసు ధ్రువీకరణ పత్రము లేదా ఎస్ ఎస్ సి మెమో ను తప్పని సరిగా తీసుకొని రాగలరని తెలిపారు.

# మహంకాళి ఆలయంలో ప్రమాణ స్వీకారం

• సభ్యులచే ప్రమాణం చేయించిన ఇన్స్పెక్టర్ రంగారెడ్డి



**రామాయంపేట జూలై 16 (సిరి న్యూస్) :** రామాయంపేట ప్రసిద్ధి చెందిన అమ్మోరు గడ్డ అమ్మోరుగా వెలిసిన మహంకాళి దేవాలయ ఆలయ కమిటీని అధికారికంగా ప్రకటించిన అనంతరం ధర్మ కర్త సభ్యులను 12 మందిని గురువారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దేవాలయ ఇన్స్పెక్టర్ రంగారెడ్డిచే సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి తో పాటు కాంగ్రెస్ నాయకులు పట్టణ కార్యకర్తలు ఆలయ పూజారి పురోహితులు సిబ్బంది ఆలయ ధర్మకర్త పాండురంగా చారి పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా శ్రీనివాస్



**వెల్దుర్తి జూలై 16 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల నూతన నయాబ్ తహసీల్దార్ గా తూప్రాన్ మండలంలో ఎఫ్ ఎస్ సీ తహసీల్దార్ గా పని చేసిన టి శ్రీనివాస్ బదిలీపై బుధవారం వెల్దుర్తి మండలం లో బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన రాజేశ్వరి నార్సింగ్ ఎమ్మార్వో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

# మెదక్ జిల్లాలో ఇన్‌చార్జి మంత్రి పర్యటన

**మెదక్ కలెక్టరేట్, జులై 16 (సిరి న్యూస్):** నేడు మెదక్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి పర్యటన కార్యక్రమం ఖరారు అయిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటన వివరాలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ 17 జూలై 2025 ఉదయం 09:30 రెసిడెన్సీ నుండి బయలుదేరి బంజారాహిల్స్, రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ నుండి నర్సాపూర్, ఉదయం 11:00 చేరుకుంటారని ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు నర్సాపూర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం మధ్యాహ్నం 1:00 నర్సాపూర్ నుండి మెదక్ చేరుకుని 2:00 నుండి సాయంత్రం 04:00 వరకు మెదక్‌లోని కలెక్టరేట్ లో సమీక్షా సమావేశానికి హాజరవుతారని సాయంత్రం 04:00 నుండి సాయంత్రం 06:00 వరకు పార్టీ సమీక్షా సమావేశాలకు హాజరు అవుతారని తెలిపారు. జిల్లా అధికారులు మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చేగుంట జులై 16 (సిరి న్యూస్) :** చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన ఈరపట్నం రాములు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, చేగుంట కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ 50 కేజీ ల బియ్యం అర్థక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో తీయేటి రాధాకృష్ణ,,కురుమ కుమార్, శివుడు ,ప్రశాంత్ ,సురేష్,ఐలయ్య ,సందీప్ ,మద్దు రాజశేఖర్, ఇరపట్నం రాములు, ఎల్లం ,మాదాపురం ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండలాధ్యక్షులు నవీన్ కుమార్



**చేగుంట జులై 16 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, తమ్ముడి కుమారుని రోషన్ రాథోడ్ పుట్టిన రోజు వేడుకలు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద జరిగిన వేడుకల్లో, చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వడ్ల నవీన్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ముజామిల్, ఓబీసీ మండల అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, పాల్గొన్నారు.

# కౌడిపల్లి తహసీల్దార్‌గా కృష్ణ

**కౌడిపల్లి, జులై 16 (సిరి న్యూస్) :** కౌడిపల్లి తహసిల్దార్ గా జి కృష్ణా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసిల్దార్ గా పనిచేసిన ఆంజనేయులు మనోహరబాద్ కు బదిలీపై వెళ్లారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయలం నుండి జీ కృష్ణ ఇక్కడికి బదిలీపై వచ్చారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆయన భాద్యతలు స్వీకరించారు.



# యువకుడు అదృశ్యం



**నర్సాపూర్ జులై 16 (సిరి న్యూస్)** నర్సాపూర్ మండలంలో సీతారాంపూర్ గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యం వివరాల్లోకి వెళితే సీతరాంపూర్ గ్రామానికి చెందిన వెల్మకన్న సత్తయ్య కు ముగ్గురు కుమారులు ఉండగా అందులో చిన్న కుమారుడు వెల్మకన్న నవీన్ వయసు 26 నర్సాపూర్ లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు లో పనిచేస్తున్నారు ఈనెల 11 తేదీన ఉదయం 8 గంటలకు పనికి పెట్రోల్ బంక్ కి వెళ్తున్నానని చెప్పారని సాయంత్రం అయినా ఇంటికి రాకపోయే సరికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుప్రక్కల బంధువుల దగర వెతికిన ఆచూకీ లభించలేదని నవీన్ ఇంట్లో నుండి వెళ్లే సమయంలో గ్రీన్ కలర్ షర్ట్ వైట్ కలర్ పాయింట్ ధరించి ఉన్నారని అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లింగం తెలిపారు